# వడ్డెర సంఘం బలోపేతానికి
# కంకణబద్ధులై పనిచేయాలి

- హక్కుల పరిరక్షణకు సైనికుల్లా కృషి చేయాలి
- వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం విశ్రమిచొద్దు
- వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు
- వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం
- జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో హాజరు





శామ్, ఆగష్టు20(కెరటం ప్రతినిధి)

వడ్డెర సంఘం బలోపేతానికి కంకణబద్ధులై పనిచేయాలని, హక్కుల పరిరక్షణకు సైనికుల్లా కృషి చేయాలని, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం విశ్రమిచొద్దని, వడ్డెరలకు ప్రత్యేక భవనం ఉండాలని కోరిన వెంటనే సీఎం కేసీఆర్ ఉప్పల్ భగాయత్‌లో కేటాయించడం శుభపరిణామని, ప్రతి జిల్లా కేంద్రంలోనూ వడ్డెరల సంఘానికి భవనాలు ఉండేలా కృషి చేస్తున్నామని, వడ్డెరుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు తెలిపారు. వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం వడ్డెర సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, రాయల చందర్‌రావు, తెపర్ల దుర్గారావు అధ్యక్షతన కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఎ.వి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లోని ముఖ్య నాయకులు హాజరయ్యారు. ముందుగా వడ్డెర్ల విముక్తి జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా.. వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కంటే ముందు నుండి కొనసాగిన సి.టి యాక్ట్ (క్రిమినల్ ట్రైబ్స్) 1952 ఆగస్టు నెలలో తొలిగించడం జరిగిందని గుర్తు చేసారు. వడ్డెరలకు లేబర్ కార్డులను అందజేయడం జరుగుతుందని, జిల్లాలో ఉన్న నాయకులు వడ్డెర సంఘానికి చెందిన వారికి ప్రతి ఒక్కరికీ లేబర్ కార్డులు అందజేసేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో సమావేశం ఏర్పాటు చేసి వడ్డెరులందరినీ ఏకం చేసి వారి సంక్షేమానికి వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో కృషి చేస్తామని పేర్కొన్నారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య మాట్లాడుతూ సి.టి యాక్ట్ విముక్తి కలిగించి డి.టి (డీనోటిఫైడ్ ట్రైబ్స్) గుర్తింపు లేని తెగలుగా పరిగణించడం జరిగింది అన్నారు. విద్య, వైద్యం, వడ్డెర సంఘానికి చెందిన విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను చేరేలా వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ద్వారా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం తరువాత కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డైరెక్టర్స్ అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేస్తూ వెళ్లాలని ట్రస్టు చైర్మన్, వైస్ చైర్మన్‌లు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ముద్దంగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాయల చందర్ రావు, రాష్ట్ర నాయకులు బోధస్ కనకరాజు, జిల్లా నాయకులు గోగుల వెంకటేశ్వర్లు, గుంజ ముత్యాలరావు, చింతల పుల్లయ్య, కుంచపు కుమారస్వామి, వరికుప్పల వీరస్వామి, దండుగుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.







# వచ్చే నెల 10న బీసీ గర్జన

- హాజరుకానున్న ఎమ్మెల్సీ, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య
- బీసీలంతా హాజరై జయప్రదం చేయాలని పిలుపు
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి..
- బీసీలను ఐక్యం చేసేందుకు బీసీ గర్జన విజయవంతం చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాసరావు

శామ్, ఆగష్టు20(కెరటం ప్రతినిధి)

సెప్టెంబర్ 10న కొత్తగూడెం క్లబ్‌లో బీసీ గర్జన సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ఎమ్మెల్సీ, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, బీసీలంతా హాజరై జయప్రదం చేయాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలను ఐక్యం చేసేందుకు బీసీ గర్జన విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. బీసీల హక్కుల సాధనకై అలుపెరుగని ఉద్యమాలు చేస్తున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు తామంతా మద్దతు ఇస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం లేపాక్షి హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలను ఐక్యం చేసేందుకు, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 10న కొత్తగూడెం క్లబ్‌లో బీసీ గర్జనను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీల హక్కుల కోసం గత కొన్నేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల్లో హామీలు ఇస్తూ గద్దెనెక్కిన పార్టీలు మొండి చెయ్యి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ గర్జనకు జిల్లాలోని బీసీలంతా హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాష్ట్ర ప్రధనకార్యదర్శి కొడుమూరీ సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండి రాజు గౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు తూముల శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్‌రావు, కురిమిల్ల శంకర్, గుమలపురం సత్యనారాయణ, ఎఱ్ఱపాటి కృష్ణ, కసోజు రామాచారి, ఇంద్రాల దుర్గయ్య, రామగిరి రాజేందర్, కాసోజు రాజేశ్వరి, మునీల, అరుణ తదితరులు పాల్గొన్నారు.



76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయ మాధవి సేవా సంస్కృతి అకాడమి వారి ఆధ్వర్యంలో నగరంలోని పలు నృత్య పాఠశాలల వారు ఆదివారం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నాంపల్లి నందు చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించినారు. ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ అసెంబ్లీ సెంట్రల్ జోన్ ఏసీపి రామదాసు తేజోవత్ పాల్గొన్నారు. ఈ నృత్య ప్రదర్శనలో బాలాపూర్ కు చెందిన బి.జి డాన్స్ స్టూడియో నుంచి కుమారి సాయి రాఘవి, కుమారి మధులత తమ నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకర్షించినారు.

హైదరాబాద్, ఆగష్టు20(కెరటం ప్రతినిధి)

